# రైతు రుణమాఫీ కంప్లీట్

## అసెంబ్లీలో మంత్రి తుమ్మల కీలక ప్రకటన






పెన్ పవర్

తెలంగాణ రౌండప్

ఆదివారం | 23 మార్చి 2025 | పేజీలు 8


**హైదరాబాద్ పెన్ పవర్:** రైతు రుణమాఫీపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ పూర్తి అయ్యిందని ప్రకటించారు. రూ.2 లక్షల లోపు రుణాలు ఉన్న అర్హులకు మాఫీ చేశామని స్పష్టం చేశారు. రూ.2 లక్షలకు పైగా ఉన్న రుణాలు మాఫీ చేస్తామని తామెక్కడ చెప్పలేదని కీలక వ్యాఖ్యలు చేశారు. రుణమాఫీ విషయంలో ప్రతిపక్షానికి కన్ఫ్యూజన్ ఉందని.. కానీ ప్రభుత్వానికి క్లారిటీ ఉందని చెప్పారు. మీరు అనుకుంటున్నది ఒకటి.. మేం చేసేది ఇంకొకటన్నారు. కుటుంబానికి రెండు లక్షలు మాఫీ చేస్తామని చెప్పాం.. చేశాం.. మీరు కన్ఫ్యూజ్ కావద్దు.. ప్రజలను కన్ఫ్యూజ్ చేయొద్దని ప్రతిపక్షాలకు సూచించారు. ఇచ్చిన మాట ప్రకారం రుణం మాఫీ చేశామని పేర్కొన్నారు.

-2 లో

# కామారెడ్డి, వికారాబాద్ సహా పలు ప్రాంతాల్లో వడగండ్ల వాన

- మొక్కజొన్న సహా దెబ్బతిన్న వివిధ పంటలు
- భారీ వర్షం కురవడంతో విద్యుత్ నిలిపివేత
- పలు జిల్లాల్లో మోస్తరు వర్షం



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురిశాయి. కామారెడ్డి జిల్లాలో వడగండ్ల వాన బీభత్సం సృష్టించింది. గాంధారి మండలం చద్మాల్ తండా, నేరల్ తండా, గుర్జాల్ గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. ఈ వడగండ్ల వాన కారణంగా మొక్కజొన్న పంటతో సహా ఇతర పంటలు కూడా దెబ్బతిన్నాయి. వర్షం కారణంగా పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. దీంతో ఆయా

-2 లో



- ఎస్ఎల్‌బీసీ సొరంగం ఘటన... ప్రభుత్వంపై హరీశ్ రావు ఘాటు విమర్శలు
- సొరంగంలో చిక్కుకుపోయిన వారిని తలుచుకుంటే గుండె తరుక్కుపోతుందన్న హరీశ్ రావు
- సహాయక చర్యల్లో జాప్యం ఎందుకు జరుగుతోందని నిలదీత
- నెల రోజులు గడుస్తున్నా... ఏడుగురు ఏమయ్యారో తెలియని పరిస్థితి అని ఆవేదన

# ఎస్ఎల్‌బీసీ ఘటనపై ప్రభుత్వ తీరు బాధాకరం

**హైదరాబాద్ పెన్ పవర్:**పొట్టకూటి కోసం వచ్చి ఎస్ఎల్‌బీసీ సొరంగంలో చిక్కుకుపోయిన వారిని తలుచుకుంటే గుండె తరుక్కుపోతుందని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సహాయక చర్యల్లో ఎందుకింత జాప్యం జరుగుతోందని ఆయన ప్రశ్నించారు. నెల రోజులు గడుస్తున్నా... సొరంగంలో చిక్కుకుపోయిన వారు ఏమయ్యారో తెలియని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక కార్మికుడి మృతదేహం వెలికితీయడం తప్ప మిగిలిన ఏడుగురి జాడ గుర్తించలేకపోయారని విమర్శించారు. సహాయక చర్యలు ఆలస్యం కావడంలో ప్రభుత్వ వైఫల్యం కూడా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాదానికి, బాధిత కుటుంబాలు అనుభవిస్తున్న తీవ్ర ఆవేదనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. సొరంగంలో చిక్కుకుపోయిన మిగిలిన కార్మికుల పరిస్థితిపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన రావాలని డిమాండ్ చేశారు.

-2 లో



## కోమటిరెడ్డిపై సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

- కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నీ అబద్ధాలే చెబుతున్నారన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు
- సభను తప్పుదోవ పట్టిస్తున్న మంత్రిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి
- స్పీకర్‌కు ఆధారాలు సమర్పించిన ఎమ్మెల్యేలు

-2 లో

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభా హక్కుల ఉల్లంఘన నోటీసు అందజేశారు. ఈ మేరకు వారు ఈరోజు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మంత్రి కోమటిరెడ్డి

## కేటీఆర్ పాదయాత్రను స్వాగతిస్తున్నాం... రోడ్లు కూడా ఖాళీగా ఉంటున్నాయి



- పదేళ్లు బయటకు రాని వారు ఇప్పుడైనా రావడం మంచిదేనని వ్యాఖ్య
- దక్షిణాది రాష్ట్రాలకు కాంగ్రెస్ మద్దతు ఉందన్న చామల కిరణ్ కుమార్ రెడ్డి
- నిధులను కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని ఆరోపణ
- చెన్నైలో దొంగల ముఠా సమావేశమైతే పోలీసులను ఎందుకు పంపించలేదని బండి సంజయ్‌కి ప్రశ్న

-2 లో

## కోమటిరెడ్డిపై సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

- మొదటి పేజి తరువాయి

వెంకట్ రెడ్డి సభలో అవాస్తవాలు మాట్లాడుతున్నారని వారు స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. సభను తప్పుదోవ పట్టిస్తున్న మంత్రిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో రోడ్లు, భవనాల శాఖకు సంబంధించి మంత్రి ఇచ్చిన సమాధానం సభను తప్పుదోవ పట్టించే విధంగా ఉందని వారు స్పీకర్‌కు అందజేసిన వినతి పత్రంలో పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలో సీఆర్ఎఫ్ నిధులు రాలేదని, నల్గొండ నియోజకవర్గ రోడ్లకు నిధులు కేటాయించలేదని, ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్‌కు ఎస్క్రో అకౌంట్ తెరవలేదని మంత్రి కోమటిరెడ్డి ఇచ్చిన సమాధానం పూర్తిగా అవాస్తవమని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్పీకర్‌కు ఆధారాలు సమర్పించారు. కోమటిరెడ్డిపై తమ సభా హక్కుల ఉల్లంఘన నోటీసును తక్షణమే అనుమతించాలని వారు కోరారు.

## ఎస్ఎల్‌బీసీ ఘటనపై ప్రభుత్వ తీరు బాధాకరం

- మొదటి పేజి తరువాయి

ఎస్ఎల్‌బీసీ సహాయక చర్యల విషయంలో మంత్రులు చెప్పిన గడువు ముగిసిందని హరీశ్ రావు అన్నారు. కానీ సహాయక చర్యల్లో మాత్రం ఎలాంటి పురోగతి కనిపించలేదని మండిపడ్డారు. ఈ ఘటనపై ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. ప్రమాదం జరిగినప్పటి నుంచి ఈ నెల రోజులుగా చేపట్టిన సహాయక చర్యలపై పూర్తి వివరాలు వెల్లడించాలని ఆయన అన్నారు.

## కామారెడ్డి, వికారాబాద్ సహా పలు ప్రాంతాల్లో వడగండ్ల వాన

- మొదటి పేజి తరువాయి

గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వికారాబాద్ నియోజకవర్గం పరిధిలోని మోమిన్‌పేట, నవాబుపేట మండలాల్లో కూడా వడగండ్ల వాన కురిసింది. ఈదురుగాలులు వీయడంతో నవాబుపేట మండలం చిట్టిగిద్ద గ్రామ సమీపంలో ఒక భారీ వృక్షం నేలకూలింది. దీని కారణంగా కొంతసేపు రాకపోకలు నిలిచిపోయాయి. సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్‌లోనూ వడగండ్ల వర్షం కురిసింది. తెలంగాణలోని పలు జిల్లాల్లో మోస్తరు వర్షం కురిసింది.

## రైతు రుణమాఫీ కంప్లీట్

రైతులకు పెట్టుబడి సాయం అందించే రైతు భరోసా స్కీమ్ పైన మంత్రి ప్రకటన చేశారు. ఈ నెలాఖరు వరకు (మార్చి) 5 ఎకరాల్లోపు రైతులకు నిధులు జమ చేస్తామని తెలిపారు. మరోవైపు.. రుణమాఫీపై మంత్రి తుమ్మల చేసిన ప్రకటనపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ నుంచి వాకౌట్ చేసింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ.. అందరికీ రూ.2 లక్షల వరకు రుణమాఫీ అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. రూ.2 లక్షల పైన రుణం ఉన్నవారు మిగిలిన డబ్బులు కడితే రుణమాఫీ చేస్తామన్నారు. కానీ రూ.2 లక్షల లోపు వారికే రుణమాఫీ అని ఇప్పుడు మంత్రి అంటున్నారని అసహనం వ్యక్తం చేశారు. ఇంకా చాలా మందికి రుణమాఫీ కాలేదని.. మంత్రి తుమ్మల మాత్రం సభలో రుణమాఫీ పూర్తి అయిందని అంటున్నారని మండిపడ్డారు. రుణమాఫీ విషయంలో ప్రభుత్వ వైఖరికి నిరసనగా సభ నుంచి వాకౌట్ చేశామని తెలిపారు.

# కేటీఆర్ పాదయాత్రను స్వాగతిస్తున్నాం... రోడ్లు కూడా ఖాళీగా ఉంటున్నాయి

**హైదరాబాద్ పెన్ పవర్:** బీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి వచ్చే ఏడాది నుంచి పాదయాత్ర చేపడతామని ప్రకటించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందించారు. పాదయాత్రను స్వాగతిస్తున్నామని, రోడ్లు కూడా ఖాళీగానే ఉంటున్నాయని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్న పదేళ్లు బయటకు రాకుండా కనీసం ఇప్పుడైనా రావడం మంచిదే అన్నారు.

దక్షిణాది రాష్ట్రాలకు కాంగ్రెస్ మద్దతు ఉందని, అందుకే డీఎంకే ఆధ్వర్యంలో నిర్వహించిన లోక్ సభ నియోజకవర్గాల పునర్విభజన సమావేశానికి రేవంత్ రెడ్డి వెళ్లారని తెలిపారు. పునర్విభజన అంశంపై తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌ను కేటీఆర్ ప్రశంసించారని, కానీ అంతకుముందే లేఖలు రాసిన జానారెడ్డి, భట్టివిక్రమార్కను ప్రశంసించడానికి ఆయనకు నోరు రావడం లేదని విమర్శించారు. మెట్రో విస్తరణపై కూడా తాము లేఖలు రాశామని, కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం దీనిని పట్టించుకోలేదని ఆరోపించారు. కిషన్ రెడ్డిని కేంద్ర మంత్రిగా మాత్రమే కాదని, బీజేపీ అధ్యక్షుడిగా కూడా చూడాలని ఆయన వ్యాఖ్యానించారు. ఇక్కడ పార్టీని బలోపేతం చేసుకోవాలని, పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి ముఖ్యమంత్రి కావాలని ఆయనకు ఉంటుందని వ్యాఖ్యానించారు. కేంద్రం నుంచి తెలంగాణకు నిధులు వస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి క్రెడిట్ వస్తుందని కిషన్ రెడ్డి భావిస్తున్నారని ఆయన అన్నారు. అందుకే నిధులను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. కొత్త ప్రభుత్వానికి కనీసం మూడేళ్ల సమయం ఇవ్వాలని చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. 2026లో జనగణన జరిగితే, 2027లో పునర్విభజన జరుగుతుందని, అందుకే స్టాలిన్ ముందుగా అప్రమత్తమయ్యారని వెల్లడించారు. చెన్నైలో జరిగిన సమావేశంపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు చిల్లర మాటలని మండిపడ్డారు. అక్కడ సమావేశమైంది దొంగల ముఠానే అయితే హోంశాఖ సహాయ మంత్రిగా పోలీసులను ఎందుకు

పంపించలేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం పార్టీలను పక్కన పెట్టి ఆలోచన చేయాలని హితవు పలికారు. రాజకీయాలు వేరు, అభివృద్ధి వేరు అనే విషయాన్ని అందరూ గుర్తించాలని సూచించారు. హరీశ్ రావు పాజిటివ్ లైన్‌లోకి వచ్చారని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి అందరికీ ముఖ్యమంత్రి అని గ్రహించి, సమస్యల పరిష్కారం కోసం ఆయనను కలిశారని తెలిపారు.

# ప్రతి నీటి చుక్కనూ ఒడిసి పట్టాలి

ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్ పెన్ పవర్:** ప్రతి వర్షం నీటి చుక్కను ఒడిసి పట్టాలని నీటి వృధాను పూర్తిగా అరికట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. తిమ్మాపూర్ మండలంలోని ఎల్ ఎం డి కాలనీలో గల మిషన్ భగీరథ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం ప్రపంచ నీటి దినోత్సవం నిర్వహించారు. మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో, యూనిసెఫ్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ మనుగడకు నీటి లభ్యత కోసం వెతకాల్సిన పరిస్థితి రావడం బాధాకరమని అన్నారు వర్షాధార నీటిని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైనా ఉందని అన్నారు. మురుగునీరు వెళ్లేందుకు ఇంటిలో పకడ్బందీ ఏర్పాట్లు చేసుకుంటున్నట్టుగానే ప్రతి ఇంట్లో వర్షాధార నీటిని నిల్వ చేసే ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. నీటి సంరక్షణ చర్యల్లో భాగంగా మరిన్ని చెక్ డ్యాములు, ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన, విలువైన తాగునీరుని సరఫరా చేస్తున్నామని, ఈ నీటిని వృధా చేయరాదని సూచించారు. మిషన్ భగీరథ సిబ్బంది ఎప్పటికప్పుడు గ్రామాల్లో ప్రజల ముందే నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలని అన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా అసిస్టెంట్ ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ తాగు నీటి సరఫరా సజావుగా సాగేలా చూడాలని అన్నారు. మొక్కల సంరక్షణకు చర్యలు చేపట్టాలని సూచించారు.

అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ మిషన్ భగీరథ తాగునీటి సరఫరాలో ఎక్కడైనా లోపాలు ఉంటే గుర్తించి సరిచేయాలని అన్నారు. నీటి వృధాను అరికట్టేందుకు గ్రామ కార్యదర్శులు ప్రతి ఇంటిలోని నల్లాకు ఆన్ ఆఫ్ ఉండేలా గ్రామస్తులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఓవర్ హెడ్ ట్యాంకులు, సరఫరా చేసే పైపుల నుండి నీరు వృధా కాకుండా చూడాలని, ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయాలని ఆదేశించారు. వేసవి దృశ్య చివరి ఇంటి వరకు తాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా నీటిని వృధా చేయరాదని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఎస్.ఇ కే.రాములు. ఇ.ఇలు అంజన్ రావు, రామ్ కుమార్, ప్రభుత్వ వసతి గృహాల విద్యార్థులు పాల్గొన్నారు.

# బంగాళాఖాతంలో ద్రోణి ప్రభావం.. హైదరాబాద్‌కు భారీ వర్ష సూచన



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ నగరంలో (మార్చి 22) ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. బంగాళాఖాతంలో కొనసాగుతున్న ద్రోణి బలహీనపడింది. ద్రోణి బలహీనపడడంతో ఈరోజుతో(మార్చి 22) పాటు రేపు (మార్చి 23) కూడా వాతావరణ శాఖ రాష్ట్రానికి వర్ష సూచన చేసింది. ఈ రోజు పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.

ఈరోజు ఉత్తర, దక్షిణ, ఈశాన్య జిల్లాలో వడగళ్ల వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో 9 జిల్లాలకు ఐఎండీ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. కొమరం భీమ్ అసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, హనుమకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్ జిల్లాల్లో ఈరోజు వడగళ్ల వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ జిల్లాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఆదిలాబాద్, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ, హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబాబాద్ నారాయణపేట, వనపర్తి, నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల్ జిల్లాలకు ఈరోజు(మార్చి 22) ఐఎండీ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.

# మీ కార్యకర్తలను ఊహాలోకంలో ఉంచి.. మీరు ఫామ్ హౌస్‌లో ఉండండి: కేసీఆర్‌కు సీతక్క కౌంటర్



**హైదరాబాద్ పెన్ పవర్:** రాబోయే రోజుల్లో అధికారం బీఆర్ఎస్?దేనని.. సింగిల్?గానే రాష్ట్రంలో అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి సీతక్క స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. మీ కార్యకర్తలను ఊహాలోకంలోనే ఉంచండి.. మీరు ఫామ్‌హౌజ్‌లోనే ఉండండని సెటైర్ వేశారు. మళ్లీ అధికారంలోకి వస్తామని మీరు ఎప్పటికీ అవే కలలు కంటూ ఉండండి.. మేం మాత్రం ప్రజలకు మంచి పాలన అందించి మళ్లీ అధికారంలోకి వస్తామని పేర్కొన్నారు. ఇక మీరు ఎప్పటికీ అధికారంలోకి రారని సీతక్క అన్నారు.

కాగా.. రాబోయే రోజుల్లో అధికారం బీఆర్ఎస్‌దేనని.. సింగిల్‌గానే రాష్ట్రంలో అధికారంలోకి వస్తామని ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో శనివారం రామగుండం నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులతో జరిగిన సమావేశంలో కేసీఆర్ అన్నారు. బెల్లం ఉన్న దగ్గరకే ఈగలు వస్తాయి.. అలానే సిరిసంపదలు ఉన్న తెలంగాణాని దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారన్నారు. బీఆర్ఎస్ పాలనలో పదేళ్లు తెలంగాణలో ఎటువంటి ఇబ్బందులు లేవని.. ఇప్పుడు సమస్యల వలయంలో తెలంగాణ చిక్కుకుందని విమర్శించారు.

ఆనాడు ప్రధాని మోడీ నా మెడపై కత్తి పెట్టిన తెలంగాణ కోసం నేను ఎక్కడ వెనకడుగు వేయలేదని పేర్కొన్నారు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది ఒక్క బీఆర్ఎస్ మాత్రమేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నోటికి వచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది.. కానీ ఒక్క హామీ కూడా నెరవేర్చడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కానీ మేనిఫెస్టోలో పెట్టకున్న రైతు బంధు, కల్యాణ లక్ష్మీ ఇచ్చిన ఘనత బీఆర్ఎస్?దని అన్నారు. అందరూ ఒక్కో కేసీఆర్?లా తయారు కావాలని.. తెలంగాణ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.

## బ్రాండెడ్ పేరుతో నకిలీ పురుగుల మందులు.. ఏడుగురు అరెస్ట్.. 78 లక్షల మందులు సీజ్



**హైదరాబాద్ పెన్ పవర్:** వరంగల్ లో నకిలీ పురుగుల మందు అమ్ముతున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రముఖ కంపెనీలతో పేరుతో పురుగుల మందు అమ్ముతున్నట్లు గుర్తించారు . ఈ కేసులో ఏడుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు మీడియా ముందు ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ .. అమాయక రైతులే టార్గెట్ గా ముఠా ఫేక్ బ్రాండ్ పురుగుల మందులు అమ్ముతోంది. నిందితుల నుంచి రూ.78 లక్షలు నకిలీ పరుగుల మందులు స్వాధీనం చేసుకున్నాం. నగరంలోని మట్టేవాడకు చెందిన వేద ప్రకాశ్ ఆధ్వర్యంలో రైతులను ముఠా మోసం చేస్తోంది. గడువు తీరిన మందులు తక్కువ ధరకు కొని ఎక్కువ ధరకు రైతులకు అమ్ముతున్నారు. పురుగుల మందు తయారీ మిషన్,రెండు కార్లను కూడా స్వాధీనం చేసుకున్నాం. 8 మందిని అరెస్ట్ చేశాం.. ఒకరు పరారీలో ఉండగా... మరొక నిందితుడు వేరే కేసులో అరెస్టై జైల్లో ఉన్నాడు. నిదితులపై గతంలో పోలీస్ కేసులు ఉన్నాయి. నిడితులపై పిడి యాక్ట్ పెడుతున్నాం.. రైతులు పురుగు మందులు , విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలి అని సూచించారు. అలాగే వరంగల్ నగరంలో చైన్ స్నాచింగ్ ముఠాను అరెస్ట్ చేసినట్లు చెప్పారు పోలీసులు.. వేరు వేరు కేసుల్లో నలుగురిని అరెస్ట్ చేశామన్నారు. వారి దగ్గరి నుంచి భారీగా బంగారం , నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు.

## నిరుద్యోగులకు గుడ్ న్యూస్: రెవెన్యూ శాఖలో కొత్తగా 10,954 పోస్టులు




**హైదరాబాద్ పెన్ పవర్:**నిరుద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూ చెప్పింది. రెవెన్యూ శాఖలో కొత్తగా 10,954 గ్రామ పాలనా అధికారుల పోస్టులు మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. మాజీ వీఆర్వోలు, మాజీ వీఆర్ఏల నుంచి ఆప్షన్స్ తీసుకొని ఈ పోస్టులు భర్తీ చేయనుంది. త్వరలోనే ఈ పోస్టులకు సంబంధించిన నోటిఫికేషన్ వెల్లడించనుంది. ఇటీవల కేబినెట్ భేటీలో ఉద్యోగాల భర్తీకి ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే.. గతంలో వీఆర్వోలుగా పనిచేసి ప్రస్తుతం పలు శాఖల్లో ఉన్న 6 వేల మందిని గ్రామపంచాయతీ పాలనా అధికారులగా నియమించే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. అదనంగా మరో 4 వేల పోస్టులకు ప్రభుత్వం అప్లికేషన్లు తీసుకోనుంది.

ఉగాది తర్వాత50వేలకు పైగా పోస్టులకు నోటిఫికేషన్లు ఇవ్వడానికి ప్రభుత్వం ప్రణాళిక సిద్దం చేసింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 58 వేల పోస్టులను భర్తీ చేసిన సంగతి తెలిసిందే..

## చెన్నైలో మాఫియా ముఠా సమావేశం జరుగుతోంది.. రేవంత్ రెడ్డి, కేటీఆర్ అనుకొనే హాజరయ్యారు

- కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటేననే విషయం తెలంగాణ ప్రజలు గుర్తించాలన్న కేంద్ర సహాయ మంత్రి
- ప్రజల దృష్టిని మరల్చేందుకే రేవంత్ రెడ్డి, స్టాలిన్ పునర్విభజన అంశాన్ని లేవనెత్తారని విమర్శ
- కేసుల నుండి తప్పించుకోవడానికి కాంగ్రెస్ చెప్పినట్లుగా బీఆర్ఎస్ చేస్తోందన్న బండి సంజయ్




హైదరాబాద్ పెన్ పవర్:చెన్నైలో జరిగిన మాఫియా ముఠా సమావేశానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అనుకొనే హాజరయ్యాయని ఆరోపించారు. ఆ రెండు పార్టీలు ఒక్కటేననే విషయాన్ని తెలంగాణ ప్రజలు గుర్తించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆ సమావేశంలో పాల్గొన్న పార్టీలన్నీ అవినీతికి పాల్పడ్డవేనని, పలు కుంభకోణాల్లో ఇరుక్కుపోయాయని అన్నారు.పలు కేసులకు సంబంధించి కేసీఆర్ కుటుంబానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక్క నోటీసు కూడా ఇవ్వలేదని, కనీసం వారిని ముట్టుకునే ప్రయత్నం కూడా చేయడం లేదని ఆయన అన్నారు. డీఎంకే నిర్వహించిన సమావేశానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ వెళ్లాయని తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి బీజేపీకి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నాయని మండిపడ్డారు.లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి ఇప్పటి వరకు ప్రక్రియ ప్రారంభం కాలేదని, నియమ నిబంధనలు రూపొందించలేదని ఆయన తెలిపారు. ఆరు గ్యారెంటీల హామీల నుండి తప్పించుకునే ప్రయత్నంలో భాగంగా ప్రజల దృష్టిని మరల్చేందుకు నియోజకవర్గాల పునర్విభజన అంశాన్ని తెరపైకి తెచ్చారని ఆరోపించారు. బీఆర్ఎస్ కేసుల నుండి తప్పించుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినట్టు చేస్తోందని అన్నారు.డీఎంకే రూ. 1,000 కోట్ల మద్యం కుంభకోణానికి పాల్పడిందని ఆరోపించారు. అవినీతిమయ డీఎంకేకు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చేందుకు తమిళనాడు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, అందుకే ప్రజల దృష్టిని మరల్చేందుకు స్టాలిన్ ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఆ సమావేశానికి హాజరైన పార్టీలన్నీ బీజేపీని బద్నాం చేయాలని చూస్తున్నాయని ధ్వజమెత్తారు.

## బద్వేల్ రూరల్ సీఐ కి ప్రతిష్టాత్మక సేవా పథకం

హైదరాబాద్ పెన్ పవర్:బద్వేల్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న నాగభూషణ్ , ఈ ఏడాది తెలుగు నూతన సంవత్సరం ఉగాది పండుగను పురస్కరించుకొని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము ఈ రోజు ప్రకటించిన ఉగాది పురస్కారములలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ మహోన్నత సేవా పథకమును ప్రకటించినారు. ఈ మహోన్నత సేవా పథకమును ఈ ఏడాది నవంబరు 1 వ తేదీన అమరావతిలో జరిగే ఆంధ్ర రాష్ట్ర అవతరణ ఉత్సవములలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా నాగభూషణ్, ఇన్స్పెక్టర్ అందుకోనున్నారు. . నాగాభూషణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు శాఖలో నిస్వార్థముగా చేసిన సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేయటము జరిగినది.

# పన్నుల రూపంలో భారీగా చెల్లిస్తున్నప్పటికీ తక్కువ మొత్తంలో తిరిగి పొందుతున్నాం: రేవంత్ రెడ్డి

**జనాభా ఆధారిత పునర్విభజనను వ్యతిరేకిస్తున్నామన్న రేవంత్ రెడ్డి**

**పారదర్శకంగా లేని ఈ విధానంపై బీజేపీని కట్టడి చేయాల్సిన అవసరం ఉందన్న సీఎం**

**ఉత్తరాది రాష్ట్రాల ఆధిపత్యాన్ని అంగీకరించబోమన్న ముఖ్యమంత్రి**



హైదరాబాద్ పెన్ పవర్:పన్నుల రూపంలో కేంద్ర ప్రభుత్వానికి భారీగా చెల్లిస్తున్నప్పటికీ తక్కువ మొత్తంలో తిరిగి పొందుతున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్రం ప్రతిపాదించిన లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనను వ్యతిరేకిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. డీఎంకే ఆధ్వర్యంలో చెన్నైలో నిర్వహించిన అఖిల పక్ష సమావేశానికి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అభివృద్ధిలో ముందున్న రాష్ట్రాలకు రాజకీయపరమైన పరిమితులు విఘాతం కలిగిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. నియోజకవర్గాల పునర్విభజన రాష్ట్రాల మధ్య రాజకీయ అసమానతకు దారితీస్తుందని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. పారదర్శకంగా లేని ఈ విధానంపై బీజేపీని నిలువరించాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. లోక్‌సభ సీట్లను పెంచకుండా రాష్ట్రాల్లో అంతర్గత నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని డిమాండ్ చేశారు. గతంలో 1976లో సీట్లను పెంచకుండానే నియోజకవర్గాల పునర్విభజన చేపట్టారని గుర్తు చేశారు. జనాభా ఆధారిత పునర్విభజన ప్రక్రియను దక్షిణాది రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. జనాభా ప్రాతిపదికన పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాల రాజకీయ ప్రాధాన్యం తగ్గుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దక్షిణాదిని ఉత్తరాది రాష్ట్రాలు ద్వితీయ శ్రేణి పౌరులుగా పరిగణించే ప్రమాదం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. జనాభా ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజనను ఆమోదించవద్దని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఉత్తరాది రాష్ట్రాల ఆధిపత్యాన్ని అంగీకరించబోమని ఆయన తేల్చి చెప్పారు.

తెలంగాణ వేగవంతమైన ఆర్థికాభివృద్ధిని సాధించిందని, జీఎస్డీపీ, తలసరి ఆదాయంలో వృద్ధిని నమోదు చేసిందని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణలో సుపరిపాలనతో పాటు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పన్నుల రూపంలో కేంద్రానికి భారీగా చెల్లింపులు చేస్తున్నామని ఆయన వెల్లడించారు. రూపాయి చెల్లిస్తే తెలంగాణకు 42 పైసలు, తమిళనాడుకు 26 పైసలు, కర్ణాటకకు 16 పైసలు, కేరళకు 49 పైసలు మాత్రమే తిరిగి వస్తున్నాయని ఆయన తెలిపారు. అదే బీహార్‌కు రూ.6.06, ఉత్తరప్రదేశ్‌కు రూ.2.03, మధ్యప్రదేశ్‌కు రూ.1.73 మేర తిరిగి వస్తున్నాయని ఆయన వివరించారు.

# వరల్డ్ వాటర్ డే.. ప్రపంచాన్ని సేవ్ చేసేందుకు మన వంతుగా ఏం చేద్దాం..?



హైదరాబాద్ పెన్ పవర్: ప్రపంచంలో రోజురోజుకూ భారీ మార్పులు జరిగిపోతున్నాయి. అభివృద్ధి ఎలా ఉన్నా మనిషి మనుగడకే ప్రమాదం వచ్చే సంకేతాలు కొన్ని చూస్తున్నాం. అందులో మంచి నీరు రోజురోజుకు తగ్గిపోవడం. భూమిపై మంచి నీరు ఉన్నదే కొంచెం. అందులో కొంత సముద్రంలో కలిసిపోతుంటే.. చాలా వరకు మానవ తప్పిదాల వలన కలుషితం అవుతోంది. పెరుగుతున్న ప్లాస్టిక్ వినియోగం, పరిశ్రమల నుంచి వచ్చే రసాయనాలు.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో కారణాల వలన ఇవాళ కొన్ని దేశాలు మంచి నీటికోసం 'దేహి' అనే పరిస్థితి ఏర్పడింది. మరి భావితరాలకు మంచినీటిని అందించి ప్రపంచాన్ని సేవ్ చేయాలంటే మనం ఏం చేయాలి..? "నేను సైతం ప్రపంచ దాహార్తిని తీర్చేందుకు నీటిని వృధా చేయను" అనే నినాదంతో సాధ్యమైనంత నీటిని ఆదా చేయడం మన కర్తవ్యం.

**సేఫ్(వ్) వాటర్.. మంచి నీటిని ఎలా సేవ్ చేయాలి:**

శానిటరీ నాప్?కిన్లు, షాంపూ బాటిళ్లు, ప్లాస్టిక్ టూత్ బ్రష్ లు వాడకం తర్వాత ఏం జరుగుతుందో తెలుసా? మన దగ్గర వీటిని రీసైక్లింగ్ చేయడం తక్కువ. చెత్త కుప్పలపై లేదంటే నీళ్లపై పడేసి పర్యావరణాన్ని పాడు చేస్తుంటాం. ప్లాస్టిక్ కారకాలు సముద్ర జీవనాన్నిఏ విధంగా చిన్నాభిన్నం చేస్తాయో కళ్లారా చూస్తున్నాం. అందుకే 'ఇకో-ఫ్రెండ్లీ' వ్యక్తిగత ఉత్పత్తులను ఉపయోగించాలి.

**స్మార్ట్ షవర్స్ బెస్ట్:**

షవర్ బాత్?ల ద్వారా నిమిషానికి ఏడు లీటర్ల నీరు పోతుందని మీకు తెలుసా?.. అంటే ఆరేడు నిమిషాలకుగాను ముప్పై నుంచి ముప్పై ఐదు లీటర్ల నీరు వృథా అవుతుందన్నమాట. అందుకే 'బకెట్ బాత్'కి ప్రాధాన్యం ఇవ్వడం వల్ల వృథాను అరికట్టవచ్చు. షవర్ బాత్ తప్పదను కుంటే వాటర్ సేవింగ్ షవర్ హెడ్స్ బిగించడం వల్ల వాటర్ వేస్టేజ్ ను 80 శాతం తగ్గించవచ్చు. నీటిని మనం ఉత్పత్తి చేయలేం అందుకే సంరక్షించుకోవాలి.

**లాండ్రీ వాష్ ఇలా చేస్తే నీటిని సేవ్ చేయొచ్చు:**

బట్టలు ఉతికేటప్పుడు నీటి వృథా ఎక్కువగా ఉంటుంది. అందుకే బకెట్లలో నీటిని పొదుపుగా వాడి ఉతుక్కోవాలి. వాషింగ్ మెషిన్లను బట్టల లోడ్ ఎక్కువగా ఉన్నప్పుడు మాత్రమే ఉపయోగించాలి. దాని వల్ల నీటిని ఆదా చేయొచ్చు. ఇకో-ఫ్రెండ్లీ, నాన్-టాక్సిక్ డిటర్జెంట్ ను ఉపయోగించినా కొంత నీటిని ఆదా చేసిన వాళ్లం అవుతాం.

# మంచి నీరు లేని ప్రపంచంలో మనగలమా..! మరి కాపాడుకోవాల్సిన బాధ్యత ఎవరిది..?



**హైదరాబాద్ పెన్ పవర్:**భూమ్మీద 70 శాతానికిపైగా నీరుంటే అందులో స్వచ్ఛమైన నీరు చాలా తక్కువ, తాగు, సాగునీటి శాతం కేవలం 2.7 శాతం మాత్రమే. ఇందులో 75 శాతం మంచు రూపంలో ఉంటే.. 22 శాతం భూగర్భ జలాల రూపంలో ఉంది. మిగతాది సరస్సులు, నదులు, వాతావరణం. తేమ, చెమ్మల రూపంలో ఉంటుంది. ఈ నీటిలో కూడా మనం ఉప యోగించేది చాలా తక్కువ. భూమి ఏర్పడినప్పుడు మంచి నీరు ఎంత ఉందో, ఇప్పుడు కూడా అంతే ఉంది, కానీ, ఆ నీటిని ఉపయోగించుకునే జనాభా మాత్రం రోజు రోజుకీ పెరిగిపోతోంది. దీనికితోడు పట్టణీకరణ, పారిశ్రామిక కాలుష్యం, మురుగు నీటి సమస్య కూడా స్వచ్ఛమైన నీటికి సవాలుగా మారాయి. ప్రస్తుతం వందల కోట్ల మంది సురక్షితమైన నీటికి దూరంగా ఉంటున్నా రు. పని చేసే చోట, బడిలో, ఫ్యాక్టరీల్లో ఎక్కడ చూసిన స్వచ్ఛమైన నీటి కొరత కనిపిస్తుంది. రానున్న తరానికి ఇది మరిన్ని కష్టాలు తెచ్చిపె ట్టడం ఖాయమని మేధావులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో అమూల్యమైన నీటి విలువ తెలియజేయడానికి, దానిని వృథా చేయకూడదనే అవగాహన కల్పించడానికి ఓ ప్రత్యేకమైన రోజు ఉండాలని ఐక్యరాజ్యసమితి తీర్మానించింది. 1993 నుంచి ప్రతి ఏటా మార్చి 22వ తేదీని 'ప్రపంచ జలదినోత్సవం'గా నిర్వహిస్తోంది.

**ప్రపంచ జల దినోత్సవం లక్ష్యం ఏంటి?**

నీటిని 'రీసైక్లింగ్' చేసి శుభ్రంగా మార్చడం ద్వారా నీటి నాణ్యతను పెంచాలని.. నీటి కొరత ఎదుర్కొంటున్న ప్రాంతాల ప్రజలకు పరిశుభ్రమైన నీటిని అందించాలనే లక్ష్యాలతో ఐక్యరాజ్యసమితి పని చేస్తోంది. ఇందుకు 2030వ సంవత్సరాన్ని టార్గెట్ గా పెట్టుకుంది. స్వచ్ఛమైన నీటి విషయంలో ప్రజల్ని చైతన్యపరిచేందుకు పర్యావరణ వాదులు, కొన్ని సంస్థలు జల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తుంటారు.

**వరల్డ్ వాటర్ డే థీమ్:**

ప్రతీ ఏడాది 'వరల్డ్ వాటర్ డే' కోసం ఐక్యరాజ్య సమితి ఒక థీమ్ ను రూపొందిస్తుంది. 2025కు గానూ ప్రపంచ జలదినోత్సవ నినాదం 'గ్లేసియర్ ప్రిజర్వేషన్'.. అంటే 'హిమానీ నదాల పరిరక్షణ' అని అర్థం. అంటే హిమాలయాలు కరిగి మంచినీరు వృధాగా సముద్ర గర్భంలో కలిసిపోకుండా కాపాడుకోవడం. హిమాలయాలు కరిగిపోతే సముద్ర మట్టం పెరిగి ఇప్పుడున్న సగం భూభాగం మునిగిపోయే ప్రమాదం ఉంది. అంతేకాకుండా భవిష్యత్తులో మంచినీటి సమస్య ఎక్కువయ్యే ప్రమాదం ఉంది.

కర్బన ఉద్గారాల వలన భూగోళం మండుతోంది. ఓజోన్ పొర చిల్లుపడటంతో అల్ట్రావాయిలెట్ కిరణాలు భూమిపైకి చొచ్చుకొని వస్తున్నాయి. దీంతో భూతాపం పెరిగి హిమాలయాలు కరిగిపోతున్నాయి. అంతకాకుండా వాతావరణంలో ఉండే కర్బన రసాయనాలు హిమాలయాల్లో చేరి కలుషితం అవుతున్నాయి. హిమానీ నదుల నుంచి వచ్చే నీరు వ్యవసాయం, తాగునీరు, పరిశ్రమలు, క్లీన్ ఎనర్జీ ఉత్పత్తికి ఉపయోగపడుతుంది. అందుకే హిమానీ నదులు కలుషితం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రపంచ దేశాలపై ఉంది. వాటిని కాపాడుకోవాలంటే కర్బన ఉద్గారాలను తగ్గంచాలి. గ్రీన్ ఎనర్జీ వైపు ప్రపంచం అడుగులు వేయాలి. హిమానీ నదుల పరిరక్షణ అనే థీమ్ వెనుక ఇన్ని లక్ష్యాలు దాగి ఉన్నాయి. ఈ లక్ష్యాలను పాటిస్తూ భూతాపం పెరగకుండా, హిమానీ నదులను, హిమాలయాలకు కాపాడుకోవడం ఇప్పుడున్న లక్ష్యం. అంతేకాకుండా మంచి నీరు రోజురోజుకూ తగ్గిపోతున్న తరుణంలో.. ప్రజలు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో నీటి సంరక్షణను జాతి సంస్కృతిగా తీర్చిదిద్దుకోవాలి. నీటి అవసరాలు నానాటికీ అధికమవుతున్న నేపథ్యంలో ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి. ప్రతి ఒక్కరూ నీటి పొదుపును పాటిస్తామని ప్రతిజ్ఞ చేయాలి.

# భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడాలి

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రతి విద్యార్థి భగత్ సింగ్ రచనలను అధ్యయనం చేస్తూ, భగత్ సింగ్ స్ఫూర్తి తో పోరాడాలని సినియర్ జర్నలిస్ట్ రాఘవ శర్మ పిలుపునిచ్చారు.భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల 94వ వర్ధంతి సందర్భంగా ఎస్వీ యూనివర్సిటీ ఎస్వీ ఆర్ట్స్ ఆడిటోరియంలో పిడిఎస్ఓ జిల్లా నాయకులు స్రవంతి ఆధ్వర్యంలో పిడిఎస్ఓ జిల్లా కార్యదర్శి ఆర్.ఆష అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాఘవ శర్మ మాట్లాడుతూ, సామ్రాజ్యవాద దోపిడీని సాధ్యమైనంత ఎక్కువ కాలం కొనసాగించే గాంధీ అహింసవాద పద్ధతుల్ని భగత్ సింగ్ వ్యతిరేకించారని వివరంచాడు.భగత్ సింగ్ సామ్రాజ్యవాదాన్ని తరిమివేయటమే కాక,వారి నీడ కూడా ఈ దేశం మీద పడకూడదని, అప్పుడే ఈ దేశ ప్రజలు కార్మిక,కర్షక రాజ్యాన్ని, సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని సాధించు కున్న వారం అవుతామన్నారు.సామ్రాజ్యవాద వ్యతిరేక చైతన్యాన్ని ప్రజల్లో వ్యాపించేట్టు తీవ్రంగా కృషి చేశారు. టెర్రరిజం నుండి మార్క్సిస్టు దాకా ఎదిగాడని,గాంధీ మార్గానికి భిన్నంగా మార్క్సిస్టు మార్గాన్ని యువతరానికి భగత్ సింగ్ సూచించాడని తెలిపాడు.గాంధీ, నెహ్రూలు సామ్రాజ్యవాదులకు తొత్తుగా వ్యవహరించారని, ఆనాడు భగత్ సింగ్ ఉరిశిక్ష తప్పించడానికి ప్రయత్నం చేయకపోగా ముందుగానే ఉరిశిక్ష వేయాల్సిందిగా సలహా ఇచ్చారని విమర్శించాడు. ఈనాడు పాలకులు పెంచి పోషిస్తున్న నిరుద్యోగాన్ని, పేదరికాన్ని ప్రశ్నించకుండా ఉండటం కోసం, భగత్ సింగ్ గురించి విద్యార్థి యువకులకు తెలియనివ్వకుండా జాగ్రత్త పడుతున్నారని అన్నాడు.నేటి విద్యార్థి, యువత భగత్ సింగ్ ను చదవాలని, ఆయనను స్ఫూర్తిగా తీసుకుని, దేశంలో ఉన్న అసమానతలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు.పిడిఎస్ఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.సురేష్ మాట్లాడుతూ, షహీద్ భగత్సింగ్ తన ఏడేళ్ల రాజకీయ జీవితకాలంలో బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, ప్రపంచంలోని సామ్రాజ్యవాదం సమూలంగా అంతం కావాలని, భారతదేశానికి సంపూర్ణ స్వరాజ్యం కావాలని పోరాడాడన్నారు.అంతేకాక మత కలహాలు అంతం అవ్వాలని,మతాచారాల పేరిట సాగుతున్న మూఢ విశ్వాసాలు తొలగిపోవాలని అన్నాడు.కుల వ్యవస్థ రద్దు కావాలని అన్నాడు.స్వాతంత్ర్యం అంటే జెండా మారడం కాదని, ప్రజలపై జరిగే అన్ని రకాల దోపిడీ అంతం కావడం అని ఆనాడే దేశ ప్రజలకు భగత్ సింగ్ స్పష్టం చేశాడని వివరించాడు.నేడు మన పాలకులు విద్యా, వైద్యం మొదలుకొని అన్ని రంగాలను ప్రైవేటీకరిస్తూ కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెడుతున్నారన్నారు. జాతీయ విద్యా విధానం 2020 పేరుతో కేంద్ర ప్రభుత్వం విద్యారంగంపై సాగిస్తున్న దాడి పేద, మధ్యతరగతి విద్యార్థుల్ని డ్రాపౌట్లుగా మిగల్చడానికి మాత్రమే తోడ్పడుతుందనీ, పాఠ్యాంశాల్లోకి కాషాయికరణను,మూఢ విశ్వాసాలను చొప్పిస్తూ, చరిత్ర వక్రీకరిస్తున్నారన్నారు.విద్యార్థులు తప్పకుండా చదువుకోవాలి. చదువుతోపాటు సమాజంలోని సమస్యలపై పోరాడాలని అన్నాడు.లేదంటే వారికి మనుగడ ఉండదని అన్న భగత్ సింగ్ నుండి విద్యార్థులు స్ఫూర్తిని పొంది , సామాజిక సమస్యలపై పోరాడాలన్నారు.ఎస్.వి.యూనివర్సిటీ డా.డి.గోవిందులు మాట్లాడుతూ, అయోధ్య రామ మందిరం వివాదం, ఆర్టికల్ 370 రద్దు, పౌరసత్వ చట్టాలు తీసుకువస్తూ, పాలకులు పెంచి పోషిస్తున్న మత దురహంకార ప్రవాహంలో నేటి యువత కొట్టుకుపోతోందన్నారు.

## డీలిమిటేషన్‌ను మేం అంగీకరించం..?

**ద్వితీయ శ్రేణి పౌరులుగా మారే ప్రమాదం ఉంది:**

**రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు**



**హైదరాబాద్ పెన్ పవర్:**డీలిమిటేషన్ తో దక్షిణాది రాష్ట్రాలను రాజకీయంగా బలహీనపరుస్తోందని ఈ ప్రక్రియ జరగాలంటే దక్షిణాదికి లోక్‌సభలో 33 శాతం సీట్లు ఇవ్వాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

ప్రస్తుతం దేశం పెద్ద సవాల్‌ను ఎదుర్కొంటోంది, బీజేపీ జనాభా విధానాన్ని కొనసాగిస్తోంది. డీలిమిటేషన్ దక్షిణాది రాష్ట్రాల రాజకీయ కుదింపుగా మారుతుందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

కేంద్రం దక్షిణాది రాష్ట్రాల అభిప్రాయం తీసుకుని, నియోజకవర్గాల పునర్ విభజన చేపట్టాలి. దేశమంటే అన్ని రాష్ట్రాల కలయిక.నియోజకవర్గాల పెంపుపై మన అభిప్రాయాలను పంచుకోవాలి..ఈ విషయంలో దక్షిణాది రాష్ట్రాలు ఐక్యంగా పోరాడాలి. నా అభిప్రాయాలను మీతో పంచుకుంటున్నాడీలిమిటేషన్ పై మనందరిని ఏకతాటిపై తెచ్చిన తమిళనాడు సీఎం స్టాలిన్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు రేవంత్ రెడ్డి.1971లో జనాభాను నియంత్రించాలని దేశం నిర్ణయం తీసుకున్నప్పటి నుంచి దక్షిణాది రాష్ట్రాలు దాన్ని అమలు చేస్తే ఉత్తరాదిలోని పెద్ద రాష్ట్రాలు జనాభా నియంత్రణలో విఫలమయ్యాయి. దక్షిణాది రాష్ట్రాలన్నీ వేగంగా ఆర్థిక వృద్ధిని సాధించాయి జీడీపీ, తలసరి ఆదాయం వేగంగా ఉద్యోగాల కల్పన మెరుగైన మౌలిక వసతుల కల్పన, సుపరిపాలన, సంక్షేమ కార్యక్రమాల నిర్వహణలో మంచి ప్రగతి సాధించాయి.

## నెల్లూరు లో మంత్రి నారాయణ పర్యటన

**హైదరాబాద్ పెన్ పవర్::** నెల్లూరులో పురపాలకశాఖా మంత్రి పొంగూరు నారాయణ తెల్లవారుజామున సుడిగాలి పర్యటన చేశారు. మున్సిపల్ పార్కులు ,స్కూల్స్ లో అభివృద్ధి పనులను పరిశీలించి పలు సూచనలు ఇచ్చిన మంత్రి నారాయణ ,పనుల్లో అలసత్వం వహించవద్దని హెచ్చరించారు. నిర్దేశిత సమయంలో పనులు పూర్తి చేయాలని ఆదేశం జారీ చేసారు. ప్రతీ లే అవుట్ లో పార్కుకి స్థలం వదలాలన్నారు. 2014 లో మంత్రిగా ఉన్నప్పుడే పార్కుల అభివృద్ధిని యజ్ఞంలా చేపట్టామని ,గతప్రభుత్వ నిర్లక్ష్యంతో పార్కులు నిర్వీర్యం అయ్యాయని చెప్పారు.

## ముంతాజ్ హోటల్ అనుమతులు రద్దు స్వాగతించిన బీజేపీ

**హైదరాబాద్ పెన్ పవర్:**తిరుమల ముంతాజ్ హోటల్ అనుమతులు రద్దు చేయడాన్ని స్వాగతిస్తున్నామని టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాష్ అన్నారు. అలిపిరి రహదారిని టెంపుల్ కారిడార్ గా ప్రకటించి.. భవిష్యత్ లో కమర్షియల్ కట్టడాలు నిర్మించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా గత ప్రభుత్వ హయాంలో పరకామణిలో 100 కోట్ల ఫారిన్ కరెన్సీ దోచుకున్నా రని చెప్పారు. దీనిపై విచారణ చేపట్టి కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. సీఐడీ ఎంక్వయిరీ వేయాలని.. అవకతవకలు బయటపెట్టాలని కోరారు.తిరుమల శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

## ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా నీటిని పొదుపుగా వాడుకుందాం



హైదరాబాద్ పెన్ పవర్ : భూగర్భ జలాలను కాపాడుకుందాం. ప్రపంచ నీటి దినోత్సవం మనం నీటి గురించి మాట్లాడుకోవాల్సిన అవసరం ఉన్న దినం. అందరం ఒక సంకల్పం తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పక్షాన విజ్ఞప్తి చేస్తున్నా నీటిని పొదుపుగా వాడుకుందాం వచ్చే తరాలకు అవకాశాలు ఇద్దాం. అనవసరంగా నీటిని దుర్వినియోగం చేసి ఈ ఇబ్బందుల్లో గ్రౌండ్ వాటర్ పడిపోతున్న సందర్భంగా గ్రౌండ్ వాటర్ కాపాడుకునే ప్రయత్నాలు తీసుకోవాలి. హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ తీసుకుంటున్న కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలి రాష్ట్ర వ్యాప్తంగా నీటిని ప్రతి చుక్కను పొదుపు చేసుకుంటూ కాపాడుకోవాలి. భవిష్యత్ తరాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్న ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా అందరూ స్ఫూర్తిదాయక కార్యక్రమాలు చేయాలి

నీటిని పొదుపు చేసే చర్యలు తీసుకోవాలి. ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా మనం ఒక సంకల్పం తీసుకొని ప్రతిజ్ఞ తీసుకోవాలి.

## అక్రమ అరెస్టులను సహించేది లేదు బయపడేది లేదు

హైదరాబాద్ పెన్ పవర్:బీ ఆర్ ఎస్ వై,బీ ఆర్ ఎస్ వి ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పిలుపునివ్వడంతో ముందస్తుగా పలువురు బీ ఆర్ ఎస్ వై,బీ ఆర్ ఎస్ వి నాయకులను శనివారం అరెస్టు చేసి కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఉంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి అరెస్టులకు భయపడేది లేదు, సహించేది లేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఇలాంటి అరెస్టుల వల్ల ప్రతిపక్షాల గొంతు నొక్కడం తప్ప వేరే ఏమీ లేదని అన్నారు. ప్రజల తరపున ప్రభుత్వాన్ని అడుగుతే అక్రమ అరెస్టులా అని తీవ్రంగా ఖండించారు. అలాగే ఉస్మానియా యూనివర్సిటీలో జారీ చేసిన సర్కులర్ ను వెంటనే వెనక్కు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కాల రాస్తున్నారని ప్రజలు అన్నీ గమనిస్తున్నారని,త్వరలో బుద్ధి చెప్తారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ముందస్తు అరెస్ట్ అయిన వారిలో లోచొప్పదండి యువజన విభాగం నియోజకవర్గం ఇంచార్జ్ బంధార అజయ్ కుమార్ గౌడ్, చొప్పదండి మండల యువజన విభాగం అధ్యక్షుడు మారం యువరాజ్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు భక్తి విజయ్ కుమార్,చొప్పదండి మండల ప్రధాన కార్యదర్శి జనప శేఖర్, చొప్పదండి విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు సిరవేని శ్రీకాంత్,చొప్పదండి విద్యార్థి భాగం పట్టణ అధ్యక్షుడు నరేష్, రావణ్, మండల్ జనరల్ సెక్రెటరీ దాసరి అనిల్, మోదుంపల్లి రాజేందర్, పోరండ్ల నితీష్, ఎండి షరీఫ్, తదితరులు పాల్గొన్నారు

# స్థానిక ఎన్నికలు అప్పుడే

హైదరాబాద్ పెన్ పవర్: స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ తేదీలపై మరోసారి ప్రచారం మొదలైంది ఇన్నాళ్లు బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణను పూర్తి చేయాలనే లక్ష్యంతో స్థానిక సంస్థల ఎన్నికలను తాత్కాలికంగా వాయిదా వేశారు. ఈ రెండింటికీ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధత కల్పించింది. అసెంబ్లీలో బీసీ, ఎస్సీ వర్గీకరణ బిల్లులను ప్రవేశపెట్టి ఆమోదించారు. ఒకటి రెండు రోజుల్లో గవర్నర్సంతకం చేశాక గెజిట్ విడుదల కానుంది. రాష్ట్రంలోని అన్ని స్థానిక సంస్థల పాలకవర్గాల గడువు ఇప్పటికే ముగిసింది. దీంతో ఒక్కొక్క దానికి ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం పట్టుదలతో ఉంది. రాష్ట్రంలోని ఏ స్థానిక సంస్థలకూ పాలకవర్గాలు లేవు. వచ్చే ఏడాది జనవరి, ఫిబ్రవరిలో జీహెచ్ఎంసీకి సైతం ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఆ సమయం వరకు అన్ని స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. అందుకే జులైలో స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించారు. మొదటి జెడ్పీటీసీ, ఎంపీటీసీ. ఆ తరువాత సర్పంచ్, అనంతరం మున్సిపల్ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇలా వరుసగా మూడు రకాల ఎన్నికలు జరగనున్నాయి.

ప్రధాని మోడీకి వినతిపత్రం..

బీసీ బిల్లుపై ప్రధానమంత్రి నరేంద్రమోడీని కలిసి వినతిపత్రం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సందర్భంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరనున్నారు. అన్ని రాజకీయ పార్టీలు కలిసి అసెంబ్లీలో తీర్మానం చేసినందున, ఆయాపార్టీల ప్రతినిధులు వినతి మేరకు బీసీ బిల్లులకు ఆమోదం వస్తుందనే అంచనాలో కాంగ్రెస్ అధినాయకత్వం ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై స్పష్టత రావడానికి మరికొంత సమయం పడుతుందని, అప్పటివరకు స్థానిక సంస్థల ఎన్నికల జోలికి వెళ్లవద్దని, కేంద్రానికి 2, 3 నెలల సమయం ఇచ్చాక.. అప్పటికీ కేంద్రం షెడ్యూల్-9లో చేర్చకుంటే తదుపరి కార్యాచరణపై ఆలోచించాలని ప్రభుత్వ పెద్దలుత చూస్తున్నారు.

**ముగిసిన పాలకవర్గాలు:**

గ్రామ పంచాయతీలకు పాలకవర్గాలు లేక ఏడాది కావొస్తోంది. ఇక జెడ్పీ, మండల పరిషత్‌లకు 8 నెలలు కావొస్తుంది. మున్సిపాలిటీల పాలకవర్గాల గడువు ముగిసి రెండు నెలలు అయ్యింది. వీటితో పాటు సహకార సంఘాల పదవీకాలాన్ని 6 నెలల పాటు పొడగించారు. ఇవన్నీ పూర్తయిన తర్వాత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది.

**బీసీ గణనతో మార్చిలో ఎన్నికలు మిస్.**

అనుకున్న షెడ్యూల్ ప్రకారం మార్చిలో ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. ఎన్నికల నిర్వహణకు అన్నిరకాల ఏర్పాట్లు జరిగాయి.కానీ, చివరి నిమిషంలో బీసీ గణనకు మరో సారి గడువు ఇవ్వడం, దానికి చట్టబద్ధత కల్పించడం కోసం ఎన్నికలు వాయిదా పడ్డాయి. ఇప్పుడు బీసీ బిల్లుపై కేంద్రం స్పష్టత, మరోవైపు వేసవిలో తాగు, సాగునీరు , విద్యుత్ సమస్యలు సహజంగానే ఉండే అవకాశం ఉన్నది. అందుకే జూన్మధ్య నుంచి ఎన్నికల రిజర్వేషన్అధికారిక ప్రక్రియను ప్రారంభించడంతో జులైలో ఎన్నికలు జరుగుతాయని పార్టీ నాయకులు చెబుతున్నారు. అప్పటికల్లా వర్షాలు కురుస్తాయని, విద్యుత్, సాగు, తాగు నీటి సమస్యలు తీరుతాయని పార్టీనాయకులు అంచనా వేస్తున్నారు. ఫలితంగా అధికార పార్టీకి అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుందని భావిస్తున్నారు. ఇలా చేయడం వలన పార్టీకి సానుకూల ఫలితాలు వస్తాయని విశ్లేషిస్తున్నారు.

**నిధుల రావాలంటే ఎన్నికలు జరగాల్సిందే,**

స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేంద్ర ప్రభుత్వం నిధుల విడుదలను నిలిపేసింది. మరోవైపు గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలంటే పాలకవర్గం ఆమోదం తప్పనిసరి. అత్యవసరమైన పనులు మినహా మిగిలిన పనులు చేయడానికి అవకాశం లేదు. ఇక కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఏడాదిగా నిలిచిపోయాయి. దీంతో స్థానిక సంస్థలు నిధుల కొరతతో ఇబ్బందులు పడుతున్నాయి. ప్రత్యేక అధికారులు 2 రకాల విధులు నిర్వహించడం కష్టంగా మారిందని టాక్. అదే సమయంలో రాజకీయంగా పార్టీ కోసం కష్టపడ్డ నాయకులకు గుర్తింపు ఇవ్వడానికి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి వారికి అవకాశం కల్పించాలని అధికార పార్టీ చూస్తుంది. ఏ రిజర్వేషన్ కింద ఎవరిని బరిలో నిలబెట్టాలనే దానిపై ఇప్పటికే క్లారిటీ వచ్చినట్లు తెలిసింది. దీంతో ఎన్నికల బరిలో నిలవడానికి అధికార పార్టీ పూర్తిస్థాయి సన్నద్ధతో ఉన్నట్లు తెలుస్తోంది.

# అవినీతితో నిండిన స్టాలిన్ ప్రభుత్వం

హైదరాబాద్ పెన్ పవర్:

తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎంకే ప్రభుత్వానికి వైద్య, ఇంజనీరింగ్ కోర్సులను తమిళంలోకి అనువదించే ధైర్యం లేదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా విమర్శించారు. ఇలాంటి అవసరమైన విషయాల్లో చర్యలు తీసుకునే ధైర్యం లేదని ఆయన స్టాలిన్ నేతృత్వంలోని తమిళనాడు ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. నూతన విద్యా విధానం 2020ను అమలు చేయడంపై కొన్నాళ్లుగా కేంద్రం, తమిళనాడు ప్రభుత్వం మధ్య వివాదం నెలకొంది.ఎన్ఈపీ పేరుతో హిందీ భాషను కేంద్రం బలవంతంగా రుద్దుతోందని సీఎం స్టాలిన్ ఆరోపించారు. ఈ నేపథ్యంలో భాష చుట్టూ నెలకొన్న వివాదంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంటులో మాట్లాడారు. వైద్య, ఇంజనీరింగ్ కోర్సులను తమిళంలోకి అనువదించే ధైర్యం డీఎంకే పార్టీకి లేదని ఆయన పేర్కొన్నారు. తమిళనాడులో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ కోర్సులను తమిళంలోకి అనువదించేలా చూస్తామని ఆయన తెలిపారు.ప్రజల దృష్టిని మళ్లించడానికే డీఎంకే పార్టీ భాషా వివాదాన్ని తెరపైకి తీసుకువచ్చిందని అమిత్ షా ఆరోపించారు. డీఎంకే ప్రభుత్వంపై వస్తున్న అవినీతి ఆరోపణలను

దాచాలనే ఉద్దేశంతో భాషా వివాదాన్ని తెరపైకి తెచ్చిందని ఆయన అన్నారు. హిందీ ఏ జాతీయ భాషతోనూ పోటీ పడదని, ఈ భాష కేవలం సామరస్యాన్ని పెంపొందిస్తుందని అమిత్ షా పునరుద్ఘటించారు. అన్ని భారతీయ భాషలకు హిందీ తోడుగా ఉంటుందని షా అన్నారు. దేశంలో హిందీ ఆధిపత్య పాత్ర కంటే సహాయక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. దేశంలోని భాషా వైవిధ్యాన్ని బలోపేతం చేయడంలో, ప్రాంతీయ భాషల మధ్య పరస్పర సంబంధాన్ని పెంపొందించడంలో హిందీ సహాయపడుతుందని అమిత్ షా అన్నారు.భాష పేరుతో దేశాన్ని విభజించే వారి అజెండా నెరవేరకుండా ఉండాలని తాను దేశ ప్రజలందరికీ చెప్పాలనుకుంటున్నానని అమిత్ షా తెలిపారు. అధికార భాషా శాఖ కింద ఎన్డీయే ప్రభుత్వం భారతీయ భాషల విభాగాన్ని ఏర్పాటు చేసిందని ఆయన పేర్కొన్నారు. తమిళం, తెలుగు, మరాఠీ, గుజరాతీ, పంజాబీ, అస్సామీ, బెంగాలీ వంటి

భాషల వినియోగాన్ని పెంపొందించడానికి ఈ శాఖ పని చేస్తుందని ఆయన తెలిపారు.ఈ ఏడాది డిసెంబర్ నుంచి ప్రాంతీయ భాషల్లో అధికారికి ఉత్తర ప్రత్యుత్తరాలను ప్రారంభిస్తామని అమిత్ షా వెల్లడించారు. డిసెంబర్ తర్వాత పౌరులతో పాటు ముఖ్యమంత్రులు, మంత్రులు, పార్లమెంట్ సభ్యులు తమ సొంత భాషలో ఉత్తర ప్రత్యుత్తరాలు కొనసాగించవచ్చని ఆయన తెలిపారు. అవినీతిని దాచడానికి భాష పేరుతో తమ సొంత అజెండాను నడిపేవారికి ఇది తమ నుంచి వస్తున్న బలమైన సమాధానమని అమిత్ షా పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాల భాషలను బీజేపీ ప్రభుత్వం వ్యతిరేకిస్తోందని వచ్చిన ఆరోపణలను కేంద్ర మంత్రి అమిత్ షా ఖండించారు.

# దక్షిణాది రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వ వివక్ష కొత్త కాదు

**హైదరాబాద్ పెన్ పవర్:**
కేంద్ర ప్రభుత్వం చేయనున్న డిలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు తీవ్రం నష్టం జరుగుతుంది. ఇప్పటికే కేంద్రం వివక్షపూరిత విధానాలతో మనం చాలా కోల్పోయాం. దేశ అభివృద్ధి కోసం మనం చర్యలు తీసుకుని పని చేసినందుకు ఈరోజు మనం ఇబ్బంది పడుతున్నామని' బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. చెన్నైలో జరిగిన విపక్షాల సమావేశానికి హాజరైన కేటీఆర్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. తమిళనాడు ప్రజల నుంచి అనేక అంశాలు స్ఫూర్తిగా తీసుకుని నడుస్తాం. అస్తిత్వం కోసం, హక్కుల కోసం కొట్లాడడంలో తమిళనాడు దేశానికి స్ఫూర్తినిచ్చింది. ద్రావిడ ఉద్యమం తమ హక్కులు సాధించుకోవడానికి దక్షిణాది రాష్ట్రాలకు ఒక దిక్సూచిలా పనిచేస్తుంది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఉన్నాం. ప్రజాస్వామ్యం మందబలం ఆధారంగా నడవరాదు . మందబలం ఉంటే నియంతృత్వం రావద్దు. దేశ అభివృద్ధిలో ముందు వరుసలో ఉన్న దక్షిణాది రాష్ట్రాలకు ఈ డిలిమిటేషన్ విధానంతో నష్టం, దేశాన్ని వెనక్కి నడిపిస్తున్న ఉత్తరాది రాష్ట్రాలకి లాభం చేకూరుస్తుంది. జిడిపిలో దేశానికి 36% భాగస్వామ్యం ఉన్న దక్షిణాది రాష్ట్రాలకు శిక్ష పడుతుంది. ఇది సరైన నిర్ణయం కాదు. కేంద్ర ప్రభుత్వ దక్షిణాది రాష్ట్రాలపై వివక్ష చూపడం కొత్తేమీ కాదు. కానీ డీలిమిటేషన్ అనేది కేవలం పార్లమెంట్ ప్రాతినిధ్యం తగ్గడానికి పరిమితం కాదు. నిధుల కేటాయింపుల్లోనూ నష్టం జరగబోతుంది. వీటి కేటాయింపుల్లో కూడా



అధికారం పూర్తిగా కేంద్రీకృతమై నియంతృత్వం వైపు దారితీసే అవకాశం ఉన్నది. ఆర్థిక వనరుల కేంద్రీకృతం జరగడం వలన భవిష్యత్తులోనూ ప్రస్తుతం ఉన్న దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న నిధుల కేటాయింపులు అన్యాయం పెరుగుతుంది.

బుల్లెట్ రైలు ఉత్తరాదికే పరిమితం

అన్ని రాష్ట్రాలకు సమన్యాయమని చెప్పే కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన బుల్లెట్ రైలు వంటి ప్రాజెక్టులు ఉత్తరాది రాష్ట్రాలకే పరిమితం అయ్యాయి. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చర్యలు దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయం పైన పుండుపైన ఉప్పు రుద్దినట్టుగా ఉన్నాయి. ఓ ప్రాంతంపై మరో ప్రాంతం ఆదిపత్యం చలాయించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. కేవలం జనాభా ఆధారంగా ఎంపీ సీట్లు పెంచితే దేశ సమాఖ్య స్ఫూర్తికి తీవ్ర విఘాతం కలుగుతుంది.

వెనుకబడిన రాష్ట్రాలకు నిధులు కేటాయించడాన్ని మేం వ్యతిరేకించలేదు. కేవలం నిధుల కేటాయింపుల వివక్షను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం

**భారత్ సూపర్ కావాలంటే..**

1971 తర్వాత ఉన్న పార్లమెంటు సీట్లు కేటాయింపు తర్వాత జరిగిన జనాభా నియంత్రణ వలన దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగడం అన్యాయం. దేశ అభివృద్ధి కోసం జనాభా నియంత్రణను దక్షిణాది రాష్ట్రాలు పాటించాయి. ఉత్తరాది రాష్ట్రాలు జనాభా నియంత్రణలో విఫలం కావడంతో వారికి డీలిమిటేషన్లో లబ్ధి జరగడం కరెక్టేనా. స్వాతంత్రం వచ్చి 100 సంవత్సరాలకు 2047 నాటికి సూపర్ పవర్ కావాలి అంటే అభివృద్ధి సాధించిన రాష్ట్రాలకు ప్రోత్సహించాలి. కానీ శిక్షించకూడదు. ఈరోజు మనం డీలిమిటేషన్‌పై వ్యతిరేకించకపోతే చరిత్ర మనల్ని క్షమించదు, భవిష్యత్ భవిష్యత్తు తరాలు ఈరోజు మన మౌనాన్ని తప్పకుండా ప్రశ్నిస్తాయని కేటీఆర్ అన్నారు.

# త్వరలో విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ల (జీపీఓ) నియామకం

**హైదరాబాద్ పెన్ పవర్:**
తెలంగాణ ప్రభుత్వం రెవెన్యూ శాఖకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో వీఆర్వో, ఎఖీం వ్యవస్థను పునరుద్ధించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగా రెవెన్యూ గ్రామానికి అధికారిని నియమించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రెవెన్యూ శాఖలో కొత్తగా గ్రామ పాలన అధికారుల (ఉఖా) పోస్టులు మంజూరు చేశారు. ఈ మేరకు ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. దాంతో 10,954 గ్రామ రెవెన్యూ అధికారుల పోస్టులు ఏర్పడ్డాయి. మాజీ వీఆర్వోలు, మాజీ వీఆర్ఏల నుంచి మొదట ఆప్షన్స్ తీసుకుని, తరువాత నియామకాలు చేపట్టనున్నట్లు ఆర్థిక శాఖ తాజా ఉత్తర్వులలో పేర్కొంది. గత ఏడాది డిసెంబర్ 28 వరకు వీఆర్వోలు, వీఆర్ఏల పునరుద్ధరణకు సంబంధించి ప్రక్రియ పూర్తి చేయాలని తెలంగాణ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణలో మొత్తం 10,954 వరకు రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గతంలో ఉన్న వీఆర్ఏ, వీఆర్వోలను బీఆర్ఎస్ ప్రభుత్వం ఇతర శాఖల్లోకి బదిలీ చేసింది. ధరణి పోర్టల్ వచ్చాక, వారిని రెవెన్యూ శాఖ నుంచి ఇతర శాఖలకు బదిలీ చేశారు. అయితే మాజీ వీఆర్వో, వీఆర్ఏలను తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకువచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

భూ భారతి చట్టంతో అమల్లోకి కొత్త విధానాలు

తెలంగాణ ప్రభుత్వం గత అసెంబ్లీ సమావేశాల్లో ధరణి రిజిస్ట్రేషన్ ని రద్దు చేస్తూ భూ భారతి చట్టం తీసుకొచ్చింది. ఈ చట్టంలో భాగంగా వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థను జీపీవో (గ్రామ పాలనా అధికారులు)గా తీసుకురావాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. బీఆర్ఎస్ హయాంలో రెవెన్యూ శాఖలో సంస్కరణల పేరిట వీఆర్ఏ, వీఆర్వో వ్యవస్థను రద్దు చేశారు. ధరణి పోర్టల్ తీసుకొచ్చి భూములకు సంబంధించిన అనుమతులు ఇచ్చి రిజిస్ట్రేషన్లు కొనసాగించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పాత విధానాన్ని మళ్లీ తీసుకొస్తుంది. వీఆర్వో, వీఆర్ఏ స్థానంలో గ్రామ పాలన అధికారులను నియమించేందుకు పది వేలకు పైగా పోస్టులు మంజూరు చేసింది. ఈ పోస్టుల భర్తీకి సంబంధించి త్వరలోనే ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసే అవకాశం ఉంది

# ఆటోనగర్ లో ఎంపి చిన్నీ, ఎమ్మెల్యే గద్దె పర్యటన

**హైదరాబాద్ పెన్ పవర్:** విజయవాడ ఆటోనగర్ లో ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, సిఆర్డిఏ కమిషనర్ కన్నబాబు రోడ్లు పరిశీలన చేసారు. ఆటోనగర్ ప్రాంతం లో సిఆర్డిఏ పరిధి లో అభివృద్ధి చేయాల్సిన రోడ్లు పరిశీలించారు. గన్నవరం నుంచి మెట్రో, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ నుంచి నిడమానూరు జంక్షన్ వరకు ఫ్లైఓవర్ పనుల ప్రారంభం వల్ల ట్రాఫిక్ కి ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ మార్గాల పై దృష్టి పెట్టారు. ఆటోనగర్లో కి లారీలు ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా వచ్చేందుకు ప్రత్యామ్నాయ మార్గాల ఆటోనగర్ టెర్మినల్ రోడ్, బల్లెం వారి వీధి, మహానాడు రోడ్ జంక్షన్, శక్తి కళ్యాణ మండపం రోడ్, ఘంటసాల రోడ్లు నుపరిశీలించారు. గన్నవరం విమానాశ్రయం కి రామవరప్పాడు రింగ్ రోడ్డు నుంచి మరో ప్రత్యామ్నాయ మార్గం కోసం రోడ్డును కుడా పరిశీలించారు. ×రామవరప్పాడు రింగ్ రోడ్డు నుంచి కేసరిపల్లి

వరకు ఎస్ఎల్వీ గ్రాండ్ మీదగా గన్నవరం ఎయిర్పోర్ట్ కి ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేయాలని సిఆర్డిఏ కమిషనర్ కన్నబాబుకి ఎంపి కేశినేని శివ నాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ సూచించారు. ఎంపి కేశినేని శివ నాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ సూచనల పై కలెక్టర్ లక్ష్మీ శ సానుకూలంగా స్పందించారు.

# గచ్చిబౌలి ఫ్లై ఓవర్ మీద యాక్సిడెంట్

**హైదరాబాద్ పెన్ పవర్:** గచ్చిబౌలి ఫ్లై ఓవర్ పై రోడ్డు ప్రమాదం జరిగింది. ఒక ద్విచక్ర వాహనం డబల్ డెక్కర్ బస్ చక్రాల కింద పడింది. ఘటనలో ఒకరు మృతి చెందారు. మరొకరికి గాయాలు అయ్యాయి. చెల్లిని పదవ తరగతి ఎగ్జామ్ రాయించి అన్న బైకు మీద గచ్చిబౌలి నుండి లింగంపల్లి వైపు తీసుకుని వెళుతున్నాడు. చెల్లెల్లు మృతి చెందింది. అన్న కు గాయాలు అయ్యాయి. మృతురాలు ప్రభాతి ఛత్రియ (16), అన్న సుమన్ ఛత్రియ ఇద్దరూ టీఎన్జీవో కాలనీ లో నివాసం వుంటున్నారు. గచ్చిబౌలి లో ఎగ్జామ్ రాసి వెళ్ళుతుండగా ప్రమాదం జరిగింది.

# 27వ. వార్డ్ ప్రజలందరికీ విజ్ఞప్తి...

**హైదరాబాద్ పెన్ పవర్:** రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు ఆధార్ ను అనుసంధానం చేసి ఈ కేవైసీను చేయించుకోండి పందికోన ఈరన్న ఎమ్మిగనూరు 27వ.వార్డ్ తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి ఉత్తర్వుల మేరకు ... స్థానిక ఎమ్మిగనూరు పట్టణం 27వ వార్డ్ మిలిటరీ కాలనీ –టీబీపీ కాలనీ – నెహ్రూ నగర్ తిరుమల నగర్ కాలనీ లో ఉన్నటువంటి ప్రజలందరూ రేషన్ కార్డు కలిగినటువంటి ప్రతి ఒక్కరు కూడా రేషన్ కార్డుకు ఆధార్ కార్డు అనుసంధానం చేసి ఈ కేవైసీ ని చేయించుకోవాల్సిందిగా మనవి.. న్యూ ఇందిరానగర్ కాలనీ – మిలిటరీ కాలనీ – నాన్ శిల్ప ప్రజలందరికీ .. అయ్యప్ప దేవాలయం దారి నుండి మిలిటరీ కాలనీకి వెళ్లే మణి మెడికల్ దగ్గర చౌక దుకాణాలలో ఈ కేవైసీ చేయబడును.. రేషన్ కార్డు –ఆధార్ కార్డు – దీనితోపాటు వ్యక్తి కచ్చితంగా అవసరం.

# తల్లితో ఎఫైర్ పెట్టుకుని కూతురికి కడుపు చేసిన బాబాయ్

## తల్లిని వలలో వేసుకుని.. మైనర్ బాలికకు కడుపు చేసిన కామాంధుడు

**హైదరాబాద్ పెన్ పవర్:** వరుసకు మరిదయ్యే వ్యక్తితో వివాహేతర సంబంధం కొనసాగించి.. సొంత కూతురిని ఆ దుర్మార్గుడి కామాగ్నికి బలి చేసిందో తల్లి. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని అమ్మ ఆస్పత్రిలో శనివారం అబార్షన్ కేసు విచారణలో దారుణాలు వెలుగు చూశాయి. నర్సింహులపేట మండలంలోని ఓ గ్రామానికి చెందిన దంపతులు విభేదాలతో కొన్నాళ్లుగా వేర్వేరుగా ఉంటున్నారు.. భార్య తన కూతురితో కలిసి భువనగిరి జిల్లా ఘట్కేసర్ ప్రాంతంలో నివాసముంటోంది. ఈ క్రమంలోనే ఆమెకు మరిది వరుసయ్యే రాము అనే వ్యక్తితో వివాహేతర సంబంధం ఏర్పడింది.. తల్లిని వలలో వేసుకున్న దుర్మార్గుడు ఈడుకొచ్చిన కూతురి కన్నేశాడు. తల్లి ప్రొద్బలంతో దుర్మార్గుడు పలుమార్లు అత్యాచారం చేయడంతో బాలిక గర్భం దాల్చింది. ఈ విషయం ఎవరికి చెప్పుకోవాలో తెలియక సదరు బాలిక కొద్దిరోజుల క్రితం అమ్మమ్మకు తెలిపింది. విషయం గుట్టు చప్పుడు కాకుండా తొర్రూరులోని అమ్మ ప్రైవేటు ఆస్పత్రిలో బాలికకు అబార్షన్ నిర్వహించారు. బాలికకు అబార్షన్ జరిగిన విషయం చైల్డ్ లైన్కు ఫిర్యాదులు అందడంతో అధికారులు విచారణ చేపట్టారు.

## ప్రమాదకరమైన వ్యర్థ పదార్థాల డంప్ యాడ్ ను తొలగించి ప్రజల ప్రాణాలు కాపాడాలి:

**హైదరాబాద్ పెన్ పవర్:**సోగునూరు రోడ్డు సమీపంలో ఉన్న వ్యర్థ పదార్థాల డంప్ యాడ్ ను తక్షణమే తొలిగించి ఆ ప్రాంత ప్రజల ప్రాణాలను కాపాడాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పట్టణ కార్యదర్శి జి రంగన్న తెలిపారు.శనివారం రోజు సిపిఐ ఆధ్వర్యంలో జోగి కాలనీ ప్రజలతో కలసి ప్రమాదకరమైన వ్యర్థ పదార్థాల డంప్ యాడును సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి జి రంగన్న మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణంలోని వ్యర్థ పదార్థాలను తీసుపోయి జోగి కాలనీ, జగనన్న కాలనీ,టిడ్కో గృహాల సమీపంలో డంపు చేయడం వల్ల ఆ ప్రాంత ప్రజలు దుర్వాసన ను పీల్చుతో అనారోగ్యాల పాలవుతున్నారని,పైగా డంపు యాడు లోని వ్యర్థ పదార్థాలను తగలబెట్టడంతో వచ్చే ప్రమాదకరమైన పొగ వల్ల పక్కనే ఉన్న జోగి కాలనీలో నిరుపేదలు జీవనం గడుపుతున్నారని,ఆ పొగను పీల్చడం ద్వారా ఊపిరి ఆడక అనేక అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్నారనీ, ఈ పొగ వల్ల ఆ కాలనీలో సంవత్సర క్రితం ఇద్దరు చిన్నారులు మరణించడం జరిగిందని కాలనీ ప్రజలు ఆవేదనను వ్యక్తం చేశారు. అదేవిధంగా ఈ డంపు యాడ్ లో ఉన్న వ్యర్థ పదార్థాలను తినడానికి కుక్కలు వందల సంఖ్యలలో వస్తున్నాయని, ఆ కుక్కలు దారిన పోయే ప్రజలపై దాడి చేయడం జరిగిందని కాలనీ ప్రజలు తెలిపారు.

కాబట్టి మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి ప్రజల ప్రాణాలకు ముప్పు పొంచి ఉన్న వ్యర్థ పదార్థాల డంపు యాడును తక్షణమే తొలగించి చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజల ప్రాణాలను కాపాడాలని,అదేవిధంగా డంపు యాడును పట్టణానికి దూరంగా ఏర్పాటు చేయాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో దశలవారి పోరాటాలకు శ్రీకారం చుడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మల్లికార్జున గౌడ్, నరసింహులు, రాజు, ఎల్లప్ప, మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ తాతయ్యగుంట గంగమ్మ ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తాం

**- అభివృద్ధి పనులను పరిశీలించిన టిటిడి చైర్మన్**

**హైదరాబాద్ పెన్ పవర్:**తిరుపతి శ్రీ తాతయ్యగుంట గంగమ్మ ఆలయానికి భక్తుల రాక పెరుగుతోందని, ఈ ఆలయాన్ని అని విధాల అభివృద్ధి చేస్తామని టీటీడీ చైర్మన్ బీ ఆర్ నాయుడు తెలిపారు. ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చైర్మన్ శనివారం స్థానిక ఎంఎల్ఏ ఆరణి శ్రీనివాసులతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ, తిరుపతి శ్రీ తాతయ్యగుంట గంగమ్మ తల్లి తిరుమల శ్రీ వేంటేశ్వరస్వామికి సోదరిగా చెబుతారన్నారు. శ్రీవారి దర్శనానికి విచ్చేసే భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి దర్శనానికి వస్తున్నందున, వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా టీటీడీ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు.ఆలయ పునర్నిర్మాణ పనులలో భాగంగా మొదటి విడతగా రూ.3.75 కోట్లతో అభివృద్ధి జరుగుతున్నాయని చెప్పారు. ఇందులో ఆర్చ్, ఎస్ఎస్ గ్రిల్స్, రాతి ఫ్లోరింగ్, డ్రైనేజ్ తదితర పనుల పురోగతిని చైర్మన్ పరిశీలించి పలు సూచనలు చేశారు.అదేవిధంగా రెండో విడత అభివృద్ధి పనులకు రూ.3.90 కోట్లతో ప్రతిపాదనలు వచ్చినట్లు తెలిపారు.ఇందులో ముఖ మండపం, పోటు, తూర్పు, ఉత్తరం, పశ్చిమ వైపు ప్రాకారాలు, మరుగుదొడ్లు తదితర పనులకు సంబంధించి రాబోవు టీటీడీ బోర్డు సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు చెప్పారు.మే 6 నుండి 13వ తేదీ వరకు గంగమ్మ జాతర వైభవంగా నిర్వహించేందుకు టిటిడి అన్ని విధాల సహకారం అందిస్తుందని తెలిపారు.అంతకుముందు చైర్మన్ శ్రీ తాతయ్యగుంట గంగమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## సీఎం రేవంత్‌తో మల్లారెడ్డి, హరీష్ రావు వేర్వేరు భేటీలు



**హైదరాబాద్ పెన్ పవర్:**సీఎం రేవంత్ రెడ్డిని హరీష్ రావు కలిశారు. ఆయనతో పాటు పద్మారావు కూడా ఉన్నారు. పద్మారావు నియోజకవర్గం సికింద్రాబాద్‌లో కేసీఆర్ మంజూరు చేసిన హై స్కూల్, కాలేజీ పనులను వెంటనే ప్రారంభించాలని సీఎం దగ్గరకు వెళ్ళామని పద్మారావు మీటింగ్ తరవాత మీడియా ప్రతినిధులు చెప్పారు. తాము వెళ్లే సరికి సీఎం రూమ్ నిండా జనం ఉన్నారని.. తాము ఆయనతో ఏమీ మాట్లాడలేదన్నారు. తాము తీసుకెళ్లిన పేపర్లను వేం నరేందర్ రెడ్డి కి ఆ పేపర్ ఇచ్చి వచ్చేసామని పద్మారావు తెలిపారు. పద్మారావు రమ్మన్నాడని నేను వెళ్లానని అంతే అని హరీష్ రావు చెప్పుకొచ్చారు. అయితే ఇలాంటి కీలక సమయంలో సీఎంను విడిగా కలవడం వల్ల ఎలాంటి ప్రచారాలు జరుగుతాయో వీరిద్దరికీ తెలియనిదేం కాదని అనుకోవచ్చు. మరో వైపు మల్లారెడ్డి, ఆయన అల్లుడు రాజశేఖర్ రెడ్డి కూడా సీఎం రేవంత్ ను కలిసారు. ఇటీవలి కాలంలో రేవంత్ తో సంబంధాల కోసం వీరిద్దరూ గట్టిగానే ప్రయత్నిస్తున్నారు. తాము రాజకీయ పరమైన అంశాలతో కలవలేదని.. మెడికల్ కాలేజీ సీట్ల పెంపు గురించి కలిశామని రాజశేఖర్ రెడ్డి మీడియాకు చెప్పారు. మెడికల్ కాలేజీ సీట్ల పెంపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వ పాత్ర పరిమితంగా ఉంటుంది. అయినా సహకరించాలని కోరేందుకు కలిసినట్లు అనుకోవచ్చు. అసెంబ్లీలో ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు విరుచుకుపడుతున్నారు. బడ్జెట్ పై ప్రసంగంలో హరీష్ రావు.. .రేవంత్ ను తీవ్ర స్థాయిలో విమర్శించారు. అయితే తర్వాత వెంటనే ఆయనను కలవడం మాత్రం ఆసక్తికరంగా మారింది. సీఎంను ఎవరైనా కలవొచ్చు కానీ.. ప్రతీ భేటీలోనూ రాజకీయాలు వెదకలేమని కాంగ్రెస్ తో పాటు బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. ఎమ్మెల్యేలు అన్న తర్వాత పనులు ఉంటాయని చేయించుకోవడానికి కొన్ని సార్లు కలవక తప్పదంటున్నారు.

## ఏదులాపురం మున్సిపాలిటీలో మంత్రి పొంగులేటి పర్యటన



**గుర్రాలపాడు, వెంకటగిరి, గుదిమళ్ల ప్రాంతాల్లో బీటీ రోడ్లకు శంకుస్థాపన**

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ నెల 23వ తేదీన ఆదివారం (రేపు) ఏదులాపురం మున్సిపాలిటీలో పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా ఉదయం 10.30గంటలకు గుర్రాలపాడు, 11.00గంటలకు వెంకటగిరి, 11.30గంటలకు గుదిమళ్ల ప్రాంతాల్లో జరిగే బీటీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని తెలిపారు. కావున స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు అధిక సంఖ్యలో హాజరై మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

## తాగునీటి ఎద్దడిని నివారించండి

**హైదరాబాద్ పెన్ పవర్:**ఎండలు మండిపోతున్నాయి. రోజురోజుకు భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి. గ్రామాలలో గుక్కెడు నీటి కోసం ప్రజలు అల్లాడుతున్నారు. ఇకనైనా అధికార యంత్రాంగం ప్రజాప్రతినిధులు మేల్కొని ఉమ్మడి కడప జిల్లాలో నెలకొన్న తాగునీటి అద్దడిని నివారించాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరారు. శనివారం కడప జిల్లాలోని వేంపల్లి లో రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి తులసి రెడ్డి ఆధ్వర్యంలో తాగునీటి ఎద్దడిని నివారించాలని అధికారులకు విన్నవించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా వేంపల్లి త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం తక్షణం చర్యలు తీసుకోవాలని శనివారం కాంగ్రెస్ నాయకులు వేంపల్లి మండల తహసీల్దార్ వై.హరినాధ రెడ్డి కి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి,పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ సమన్వయ కర్త మూలం రెడ్డి ధ్రువకుమార్ రెడ్డి లు మాట్లాడుతూ వేంపల్లి మేజర్ గ్రామ పంచాయతీ లో దాదాపు 40 వేల జనాభా వుందనీ,ఎండాకాలం ప్రారంభంలోనే త్రాగునీటి సమస్య ఉత్పన్నం కావడం శోచనీయం అన్నారు.ఇప్పటికే కొన్ని బోర్లు ఎండిపోయాయి.రాబోవు రోజుల్లో మరిన్ని బోర్లు ఎండిపోవడం ఖాయంగా కనిపిస్తోంది. అంగట్లో అన్నీ ఉన్నా అల్లుని మోట్లో శని వుంది అన్నట్లు పక్కనే పాపాఘ్ని నదీ వున్నప్పటికీ వేంపల్లి ప్రజలు దాహార్తికి గురికావడం శోచనీయం.అక్రమ ఆక్రమణల కారణంగా పాపాఘ్ని నదీ విస్తీర్ణం కుంచించుకు పోయింది.నదీ గర్భం లో అనేక అడుగుల లోతున ఇసుక అక్రమ తవ్వకాలు జరిగాయి.నదీ గర్భం నుండే చుట్టు ప్రక్కల పల్లెలకు త్రాగునీటి సరఫరా అవుతుంది. పై కారణాలవలన,అనావృష్టి వలన భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లు ఎండిపోయాయి.ప్రభుత్వం వెంటనే ఈ సమస్యపై దృష్టి సారించాలి.వెలిగల్లు రిజర్వాయర్ నుంచి దిగువకు నీటిని విడుదల చేయాలని,అక్రమ ఇసుక త్రవ్వకాలను,నదీ ఆక్రమణలను అరికట్టాలని తులసి రెడ్డి,ధ్రువకుమార్ రెడ్డి లు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు బీగాల రామకృష్ణ,మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రమణ్యం,వేముల మండల శాఖ అధ్యక్షుడు వెంకటేష్, చక్రాయపేట మండల శాఖ అధ్యక్షుడు రామాంజనేయ రెడ్డి,అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న,రమణ, నాగరాజు, వినయ్,రవి,బద్రి,వేమా రాజా, వేమయ్య,సాయి,విజయ్ , చందూ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.